జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 31 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

# తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపై నిషేధాజ్ఞలు

**నేడు తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపైకి వెళ్ళుట నిషేధం**

**పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి**



*కరీంనగర్ క్రైం,డిసెంబర్ 30, ప్రజాజ్యోతి*

కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31న తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపైవెళ్లుటకునిషేధాజ్ఞలునిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,డిసెంబర్ 31 నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు.దానిలో భాగంగా నేడు మంగళవారం

మిగతా 2 లో...



పూడికలు తీసి ఎన్నాళ్లయిందో..

అవార్డులు, ఆర్భాటపు, ప్రకటనలు తప్పితే .. మున్సిపల్ అధికారుల ఆచరణ ఏదీ. ?

విస్తృతంగా వృద్ధి చెందుతున్న దోమలు

విషజ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం

# చెత్తకు కేరాఫ్... మురికి కాల్వలు

కోరుట్ల పట్టణంలో ప్రజాప్రతినిధులు,అధికారుల మాటలు కోటలు దాటినా.. చేతలు గడపలు దాటడం లేదు. ప్రతిరోజు అధికారుల పర్యటనలు తప్ప ఫలితాలు కనపడడం లేదు. మరోవైపు ఇంటింటికి, గడప గడపకు అంటూ సమస్యలు తెలుసుకుంటున్నామంటూ ప్రజా ప్రతినిధులు కాళ్లరిగేలా తిరగడం తప్ప క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రయోజనాలు కనిపించడం లేదు. ముఖ్యంగా పట్టణంలో పలు వార్డుల్లో ఈ స్థితులు కనిపిస్తున్నాయి. మురుగు కాలువలు, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి ఉన్నాయి. సమీప గృహాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. మురుగును కాలువలు పూడికలు తీసి ఎన్నేళ్లయిందో అర్థం కావడం లేదు.

2 లో..

◆ కోరుట్ల, ప్రజాజ్యోతి

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**



*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసిస్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు,బి ఎస్ లత గౌతమ్ రెడ్డి,ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదలు నివారించాలి

## రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చాలి

**యాక్సిడెంట్లు స్పాట్లను గుర్తించాలి**

**సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**




*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:*

రోడ్డు ప్రమాదాల నివారించడానికి రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చాలని అలాగే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా సేఫ్టీ జిల్లా అధికారులు జిల్లా ఎస్పీ తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సోమవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్ సేఫ్టీ ఆర్అండ్ బి,

మిగతా 2 లో...



# తెలంగాణ... పోలీస్ కేమైంది...?

**ఎందుకు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు**

*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:*

గరుడుగట్టిన నేరగాళ్లలో భయం ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపాల్సిన పోలీసులు కొందరు ధైర్యాన్ని కోల్పోతున్నారు పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు బాసటగా నిలుచోవలసిన పోలీసు లలో ఆత్మస్థైర్యం సన్నగెలుతున్నది.ప్రజలకు సమస్యలొస్తే పోలీసుల దగ్గరికి వెళతారు..ఏ కష్టమొచ్చినా ఎంత నష్టమొచ్చినా ఎలా ధైర్యంగా బతకాలో పోలీ సులు జనాలకు మోటివేట్ చేస్తారు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనతో ఉన్నవారి మనసు మార్చి జీవితంపైన భరోసాను కలిగిస్తారు.జీవితమంటే ఏమిటో జీవిస్తేనే తెలుస్తుందని..తాత్కాలిక సమస్యలకు ఆత్మహత్యలు

మిగతా 2 లో...

## తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపై నిషేధాజ్ఞలు

(మొదటి పేజీ తరువాయి...)

సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01వ తేదీ బుధవారం ఉదయం 05:00గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన,లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు.అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని,డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు.బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా,ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు,ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదలు నివారించాలి రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చాలి




(మొదటి పేజీ తరువాయి...)

రవాణా, ఎన్ హెచ్ 63, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పాట్ లను గుర్తించి సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదం నివారణ చర్యలు తీసుకొని ప్రమాదాలను తగ్గించాలని తెలిపారు. హైవే రోడ్లలో గాని ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు గుంతలను బావులను పూర్తిస్థాయిలో పూడ్చాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో టౌన్ లో స్ట్రీట్ లైట్లు సీసీ టీవీ కెమెరాలను స్పాట్లను గుర్తించి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు, బి ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్ , ఆర్ అండ్ బి అధికారులు ,రవాణా, మున్సిపల్ కమిషనర్ అధికారులు తదిరులు ,పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ కేమైంది?

(మొదటి పేజీ తరువాయి...)

శాశ్వత పరిష్కారాలు కావని చైతన్య పరుస్తారు.బాధల్లో ఉన్న వారికి భరోసానిచ్చి జీవితం పై ఆశలు కల్పిస్తారు. అందుకే పోలీసులను ప్రజలు ఇంతగా నమ్ముతారు. గౌరవిస్తారు.కానీ, ఇటీవలి కాలంలో ఆ పోలీసుల జీవితాలే ప్రమా దంలో పడుతున్నాయి.సమస్యలను ధీటుగా ఎదు ర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడుతుండటం పోలీసు శాఖనే కాదు..యావత్ సమాజాన్ని నివ్వెరపరిచేలా చేస్తోంది. కామారెడ్డి జిల్లాలో ఈ నెల 25 న రాత్రి చోటు చేసుకున్న ట్రిపుల్ డెత్ కేసు విచారణ ఓ పక్కకొనసాగు తుండగానే మరో పక్క తాజాగా మెదక్ జిల్లాలో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హెడ్ కానిస్ టేబుళ్లు బలవన్మరణాలకు పాల్పడ్డారు.కామారెడ్డి జిల్లాలో భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్, బీబీపేట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న కానిస్టేబుల్ శృతితో పాటు కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ లు సదాశివనగర్ మండల పరిధిలోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలం సృష్టించింది.అయితే ఈ వృత్తిలో కొందరు వివాహేతర సంబంధాలు పెట్టుకుం టున్నారు. వీటితోపాటు కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలతో కొంతమంది పోలీసులు అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు.ఇటీవల జరిగిన కొన్ని ఘటనలో ఇలాంటి కారణాలే వెలుగు చూశాయి.

# చెత్తకు కేరాఫ్.. మురికి కాలువలు...

**కోరుట్ల, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో ప్రజాప్రతినిధులు,అధికారుల మాటలు కోటలు దాటినా.. చేతలు గడపలు దాటడం లేదు. ప్రతిరోజు అధికారుల పర్యటనలు తప్ప ఫలితాలు కనపడడం లేదు. మరోవైపు ఇంటింటికి, గడప గడపకు అంటూ సమస్యలు తెలుసు కుంటున్నామనిటూ ప్రజా ప్రతినిధులు కాళ్లరిగేలా తిరగడం తప్ప క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రయోజనాలు కనిపించడం లేదు.ముఖ్యంగా పట్టణంలో పలు వార్డుల్లో ఈస్థితులు కనిపిస్తున్నాయి. మురుగు కాలువలు, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి ఉన్నాయి.సమీప గృహాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. మురుగును కాలువలుపూడికలు తీసి ఎన్నేళ్లయిందో అర్థం కావడం లేదు. కాలువల్లో ప్లాస్టిక్ చెత్త పరుచుకుపోయి మురుగును ముందుకు కదలనివ్వడం లేదు. వరుసగా పట్టణంలోని పలు వార్డుల్లో, మున్సిపల్ సమీపంలో, టీచర్స్ క్లబ్, భీముని దుబ్బ లోని ఆర్టీసీ డిపో వెనుక మురుగు కాలువలు ఏళ్ల తరబడిగా పూడికలకు నోచుకోక పూడిపోయి ఉన్నాయి. ప్లాస్టిక్ చెత్త పరుచుకుని మురుగు ముందుకు కదలక అవస్థలు పడుతూ కాలువలు కంపు కొడుతున్నాయి. ఈగలు, దోమలు జుమ్మని ముసురుకుంటున్నాయి.పలువార్డుల్లో కూడా ఇదే దుస్థితి. ఒకటిన్నర అడుగు వెడల్పు గల మురుగు కాలువలు అయితే పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేయాల్సి ఉంది. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అధికారులకు తెలిపి ఈ కాలువలను పూడికలు తీయించాల్సి ఉంది. ఓ వైపు మున్సిపల్ కమిషనర్ అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం మార్నింగ్ విజిటింగ్ చేస్తూ మురుగు కాలువలు దుస్థితి స్వయంగా పర్యవేక్షించాలి.కానిసంబంధితకమీషనర్,ఇంజినీరింగ్,డిఈలకు, ఇంజనీరింగ్ విభాఅధికారులు ఈ విషయం పట్టినట్లు లేదు. అసలు ఈ కాలువలను వారు ఏనాడు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు..



**- మాటలు తప్ప...చేతలు లేవు!**

మాటలే తప్ప చేతలు లేవు! పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటూ పాలకవర్గం చెప్పే మాటలు నీటిమీద రాతలుగా మారాయి.పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త..! మరి పారిశుధ్యకార్మికులు ఎక్కడ పని చేస్తున్నట్లు? పట్టణాన్ని ఒక చెత్త పట్టణంగా మార్చేశారు. తడి చెత్త, పొడి చెత్త పేరుతో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన చెత్త సేకరణ కాస్త ఆచరణ ఘోరంగా విఫలమైంది. కొత్త బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూత్రశాలలు పర్యవేక్షణ కరువై... ప్రయాణికులకు శాపంగా మారింది.. అటు వైపు మున్సిపల్ కార్మికులు అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రయాణికుల నుంచి విమర్శలువెలవెత్తుతున్నాయి.పట్టణంలోనిపలు వార్డులోని కొన్నికాలనీల్లో దుర్వాసన కేంద్రాలుగా మారిపోయాయి. పట్టణంలో పారిశుధ్యం పడకేసింది. డ్రెయినేజీ కంపు కొండుతోంది.చెత్త తరలింపు అరకొరగా మారింది. కాలనీలు చెత్తకుప్పలతో కంపుకొడుతున్నాయి.దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పారిశుధ్య సిబ్బందిపై పర్యవేక్షణ కరువైంది. అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. వారానికో రోజు పారిశుధ్యం తీరుపై తనిఖీ చేస్తానన్న కమీషనర్ మాటలు నీటి మీద రాతగానే మిగిలిపోయాయి. కమిషనర్ సైతం పారిశుధ్య మెరుకు కోసం చేస్తున్న కృషి కూడా అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. పన్నులు వసూళ్లపై చూపించే శ్రద్ధ పారిశుధ్యంపై చూపించడం లేదు. చెత్త రహిత పట్టణం మార్చాలన్న సంకల్పం చెత్త పట్టణం గా మారుతోంది. మున్సిపల్ ప్రస్తుతం పారిశుధ్యం లోపంతో విలవిల్లాడుతోంది.


**చెత్త చెదారంపై పట్టింపు లేని మున్సిపల్ అధికారులు**

**– సుధవేణి మహేష్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు**

కోరుట్ల మున్సిపల్ పరిధిలో చెత్తాచెదారం తగునటుగా నిర్వహించకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది అధికారుల నిర్లక్ష్యానికి, పట్టణాభివృద్ధి ప్రణాళికల లోపానికి సూచిస్తుంది. చెత్తాచెదారంతో నీరు, గాలి కాలుష్యం పెరిగి, ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యర్థాలు సకాలంలో తొలగించకపోతే మట్టిలో విషతత్వం పెరిగి, నేలకింద నీటి కాలుష్యానికి దారితీస్తుంది. చెత్తాచెదారంతో పరిసర ప్రాంతాల ప్రజలు శ్వాసకోశ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల ఆరోగ్యం ప్రధానమైనది కాబట్టి, ఈ అంశంపై తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

## చిన్నాపూర్ -చందయ్యాపల్లెను ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలి

**ప్రజావాణిలో కలెక్టర్ కు ప్రజల వినతి**




**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 30 ,ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ –చందయ్యాపల్లె గ్రామాలను కలిపి ప్రత్యేక ఎంపిటిసి గా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను రెండు గ్రామాల ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం చిన్నపూర్, చందయ్యాపల్లె, బుగ్గారాం మూడు గ్రామాలు కలిపి బుగ్గారం ఎంపిటిసి(మండల ప్రాదేశిక నియోజకవర్గం ) గా ఉన్నది. అయితే బుగ్గారం మండల కేంద్రంగా ఏర్పడడంతో పాటు జనాభా పెరుగడంతో పాటు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న దృష్ట్యా చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాలను కలిపి నూతనంగా ఎంపిటిసి ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయాని ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ధ్వారా ప్రజలు విజ్ఞప్తి చేశారు. చిన్నాపూర్ –చందయ్యాపల్లె గ్రామాలను బుగ్గారం ఎంపిటిసి పరిధి నుండి విడదీసి ప్రత్యేక ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాల ప్రజలు ఇటీవలే కలిసి వినతిపత్రం సమర్పించగా స్పందించిన లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని అదేశించారని ప్రజలు తెలిపారు.

## బతికేపల్లి గ్రామాన్ని నూతన రెవెన్యూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**ప్రజావాణిలో బతికేపల్లి మండల సాధన సమితి సభ్యుల వినతి**




**జగిత్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:**

పెగడపల్లి మండలంలోని బతికే పెల్లి గ్రామపంచాయతీ జనాభా సుమారు 8000 ఉంటారని, దీనికి అనుబంధ గ్రామంగా పుల్లయ్యపల్లి, కొండయ్యపల్లి ఆవాస గ్రామాలు కలవు. పాలన సౌలభ్యం కొరకు రెవెన్యూ మండలం ఏర్పాటు చేయుటకు అనువైన ప్రదేశం మరియు మౌలిక వసతులు కలవు. బతికే పెల్లి గ్రామమును రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం 1983లో ప్రైమరీ నోటిఫికేషన్ లో పేర్కొంటూ ప్రైమరీ గెజిట్ జారీ చేసి అర్ధాంతరంగా రెవెన్యూ మండలం ఏర్పాటును ఆపివేసింది. 1983 నుండి బతికేపల్లి గ్రామ ప్రజలు రెవెన్యూ మండలం ఏర్పాటు చేయాలంటూ పలు సందర్భాల్లో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. బతికే పెల్లి గ్రామంలో 1967 లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983లో ప్రభుత్వ హోమియో వైద్యశాల 1965లో హెల్త్ సబ్ సెంటర్ కలదు. బతికే పెల్లి పంచాయతీని రెవెన్యూ మండలం ఏర్పాటు చేస్తే దీని పరిసర గ్రామాలైన మద్దులపల్లి, ఆరవెల్లి, దోమలకుంట,సుద్దపెల్లి, లింగాపూర్, శాలపల్లె గ్రామాలకు పాలన సౌలభ్యం ఏర్పాటు అయితది. బతికేపల్లి గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దులపల్లి–1.ఆరవెల్లి–దోమలకుంట కలిపి–1 సుద్దపల్లి–1 లింగాపూర్–శాలపల్లి గ్రామాలు కలిపి–1 ప్రస్తుతం ఆరు మండల ప్రాదేశిక సభ్యులు ఉండగా నూతన రెవెన్యూ మండలం తో పాటు దోమలకుంట గ్రామానికి ఎంపీటీసీ నియోజకవర్గం కేటాయిస్తే 7 ఎంపీటీసీలు, 8 రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు అవుతాయి పాలన సౌలభ్యం కొరకు రెవెన్యూ మండలం గా ఏర్పాటు చేయాలని బతికేపల్లి మండల సాధన సమితి సభ్యులు తెలిపారు.

# అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ







**సుల్తానాబాద్,డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** కరీంనగర్ లో విశ్వం ఎడ్యూటేక్, గామా అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్ వేదీక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదీక్ గణిత పోటీలకు హజరవ్వగా ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి, కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంసపత్రం..మరోనలుగురు జి సంజన, టి స్మితిక, కృతిక, రితిక ప్రోత్సాహ బహుమతులు సాధించారు. అబాకస్ వేదీక్ గణిత జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### బంధారపు అజయ్ కుమార్ గౌడ్



**చొప్పదండి, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి ):** గత 20రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న దృశ్య విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన చొరవ చూపాలన్నారు. గత 20 రోజులుగా విద్యార్థులు చదువు, భోజనం విషయంలో ఇక్కట్ల పాలవుతున్నార న్నారు. కస్తూరిబాలో ప్రిన్సిపాల్ స్థాయిలో ఉన్నవారికే 30వేల రూపాయలు జీతం ఉంటే వాళ్ళు ఎలా నెగ్గుకు వస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు దృశ్య రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అజయ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఆయన వెంట మండల బి ఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు నరేష్ రావణ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు పొరండ్ల నితీష్ ఉన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయాలని బండికి వినతి



**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి,** కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కృషి చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు సోమవారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ లో వేల మంది కార్మికులు, ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారని,ఆసుపత్రి ఏర్పాటు తో కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని,ఇది కార్మికులకు ఎంతో ప్రయోజనకారంగా ఉంటుందని వివరించారు.తక్షణం కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు మంత్రిని కోరారు,ఈ కార్యక్రమం లో బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నక్క అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### అతిక్రమించి ప్రవర్తించిన వారికి చట్టరీత్య కఠిన చర్యలు తప్పవు

### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఎస్.ఐ జి. నరేష్



**ముత్తారం డిసెంబర్,30 (ప్రజా జ్యోతి )** మండలంలోని ప్రజలకు ముత్తారం ఎస్.ఐ జి. నరేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సూచనలు, హేచ్చరికలు చేస్తూ ముత్తరం ఎస్ ఐ నరేష్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మండలంలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు. మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడుపరాదు, అట్టి వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతకుముందు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి అన్నారు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేదీన సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్, విసబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీ లు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుంది.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడం, ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలని తెలిపారు.

# మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



**చొప్పదండి, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి ):** విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించి,సబ్జెక్ట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకై ప్రతి సంవత్సరం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను స్థానిక ఎమ్మార్సీలో నిర్వహించారు. ఫోరం బాధ్యులు ముల్కల కుమార్,ఎం శ్రీనివాస్,ఆర్ శ్రీనివాస్,ఎస్ అంజయ్య, కనకయ్య,సావిత్రి,పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు ప్రభుత్వ పాఠశాలల నుండి జి నవీన(జెడ్పిహెచ్ఎస్ రాగంపేట),ఎస్ సాత్విక్(జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి),ఆర్ సిద్ధార్థ (జెడ్పి హెచ్ఎస్ గుమ్లాపూర్),రెసిడెన్షియల్ స్కూళ్ల నుండి ఆర్ శ్రీవాణి (కేజీబీవీ),ఎస్ శరణ్య (మోడల్ స్కూల్) లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత సత్పౌరులుగా తీర్చిదిద్దడానికి,పౌరుల సామాజిక జీవన వికాసానికి సాంఘిక శాస్త్రం తోడ్పడుతుందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నెలకొల్పడంలో,దేశ ఐక్యతను సాధించి సమైక్యతను పరిరక్షించడంలో,ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడంలో సాంఘిక శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు.సోషల్ ఉపాధ్యాయుల పాత్ర అనితర సాధ్యమైందనీ, వెలకట్టలేనిదన్నారు.


# సి ఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**చొప్పదండి ,డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):** ఈనెల 31వ తేదీ నుండి తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సిఎం కప్ నెట్ బాల్ (సీనియర్స్ ) టోర్నమెంట్ కు చొప్పదండి విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సి హెచ్. కృష్ణ (8వ తరగతి ), టి. తరుణ్ కుమార్ (ఎనిమిదవ తరగతి ) ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల 18వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సిఎం కప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయు లు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు

# నిరుపేద కుటుంబానికి అండగా పోచమ్మ యూత్

**ముస్తాబాద్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి )** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పర్స రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేసిన పోచమ్మ యూత్ సభ్యులు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పోచమ్మ యూత్ సభ్యులు కోరారు.ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే తోచినంత సహాయం చేస్తామని పోచమ్మ యూత్ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## రేవెల్లి-దేశాయిపేట బ్రిడ్జిని బాగు చేయండి




**చొప్పదండి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

రేవెల్లి, రాగంపేట, దేశాయిపేట గ్రామాలకు ఉపయోగపడే రేవల్లి –దేశాయి పేట బ్రిడ్జికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వర్షాలు, వరదల కారణంగా బ్రిడ్జికి ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి రోడ్డు దెబ్బతిన్నదని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని వాపోయారు. మూడు గ్రామాల ప్రజ లు ఈ మార్గంలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే తగిన మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## విద్యుత్ మోటార్ ను ధ్వంసం చేసిన దుండగులు

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి





**జమ్మికుంట, డిసెంబర్30,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ ను దుండగులు ధ్వంసం చేశారు..పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి కోసమై పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరుతోపాటు మోటార్ మంజూరు చేయించి స్కూల్ యాజమాన్యానికి అప్పగించగా దీనిలో భాగంగా ఆదివారం గుర్తు తెలియని కొందరు వ్యక్తులు హైస్కూల్ లో ఉన్న మోటార్లను ధ్వంసం చేయడంతో పాటు సంబంధిత పైపును కట్ చేశారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మోటార్ ను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని కొంతమంది రాత్రి వేళలో పాఠశాల ఆవరణంలో కూర్చుని అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఎవరైనా గాని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజావాణి లో దళితబంధు నిధుల కోసం ప్రజావాణి కి దరఖాస్తు

**జమ్మికుంట, డిసెంబర్30, ప్రజాజ్యోతి:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ దరఖాస్తు చేశా రు.. దళితబంధు సాధన సమితి హుజురాబాద్ ఇంచార్జి కోలుగూరి సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ అనేక సార్లు జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నాం అలాగే ఎంపీడీఓ లతో మొదలుకొని అధికారులను, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి 10సార్లు వెళ్లి దళితబంధు వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగిందని, అయిన ఇప్పటికి వరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు పై స్పందించడం లేదు రోడ్డెక్కి కార్యక్రమలు చేస్తే బాధితులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో దళితుల అగ్రహా జలలకు గురికావడం తథ్యం అన్నారు..ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ సభ్యులు కోలుగూరి సురేష్, ఇనుగాల బిక్షపతి, మహంకాళి రమేష్, సరిగోమ్ముల విజయ్, ఇల్లందుల రమేష్, రాము, కృపకర్, మారాముళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ లో తగ్గిన నేరాలు

### గతేడాదితో పోలిస్తే తగ్గిన నేరాల శాతం

### మర్డర్, యాక్సిడెంట్, చోరీల కేసుల తగ్గుదల

### వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సీపీ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ మహంతి ఇతర అధికారులతో కలిసి సోమవారం వార్షిక నేర నివేదికను విడుదల చేశారు.పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత ఏడాదితో పోల్చుకొని చూస్తే నేరాలు,ఘోరాలు గ్గాయి.మర్డర్,యాక్సిడెంట్,దోపిడీ,దోమ్మి త్నఘటనలు,అల్లర్లు,జూదం సంబంధిత కేసులు తగ్గాయి.అలాగే రోడ్డు ప్రమాదాలు,చైన్ స్నాచింగ్ కిడ్నాప్ లు,చోరీలు గత ఏడాది కంటే తగ్గాయి.వరకట్నహత్యలు,మహిళల వేధింపులు కూడా తగ్గుముఖం పట్టాయి.కానీ భూదందా,ఆర్థిక నేరాలు,సైబర్ క్రైమ్ నేరాల కేసుల సంఖ్య మాత్రం పెరిగాయి.ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ కరీంనగర్ కమిషనరేట్ పోలీసులము ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందించుటకు అనుక్షణం పనిచేస్తున్నామని తెలిపారు,పార్లమెంట్ ఎలెక్షన్స్ సక్సెస్ ఫుల్ గా నిర్వహించామన్నారు,2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని రౌడీషీటర్లు,వీధి రౌడీలుగా చలామణి అయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని తెలిపారు.ఆర్థిక నేరాలకు పాల్పడే వారిపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. సైబర్ నేరాలు,యాంటీ డ్రగ్ అవగాహనా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో మంచి సత్సంబంధాలను కలిగివుండి,భాదితులకు వెంటనే ప్రతిస్పందించే ఖచ్చితమైన పోలీసు సేవలు కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు,



**తగ్గిన మర్డర్లు,అల్లర్లు...**

కరీంనగర్ లో హత్యలు,హత్యాయత్న ఘటనలు తగ్గుముఖం పట్టాయి, 2023లో 19 మర్డర్ కేసులు జరగగా ఈ ఏడాది ఇప్పటివరకు 14 హత్య కేసులు నమోదు అయ్యాయి,కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో అల్లర్లు 25 కేసులు నమోదు కాగా 2024 లో 14 కేసులు నమోదు అయ్యాయి, దోపిడి కేసులు 2023లో 8 కేసులు నమోదు కాదు 2024లో 5 కేసు నమోదు అయ్యాయి,

**భూ దందాలు,ఆర్థిక నేరాల పై ఉక్కుపాదం...**

కమీషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో భూతగాదాలకు సంబందించి నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదై,179 మంది అరెస్ట్ చేయబడ్డారు. అందులో 60కేసులు నకిలి సరిహద్దులు సృష్టించినందుకు నమోదు కాబడినవి.2024 సంవత్సరంలో చిట్ ఫండ్ మోసాలకు సంబంధించి 50 కేసులు నమోదై 09 మంది చిట్ ఫండ్ డైరక్టర్స్ తో సహా 16 మందిని,జాబ్ ఫ్రాడ్ మోసాలకు సంబంధించి 33 కేసులు నమోదై 27 మందిని అరెస్ట్ చేశారు.

**ఎఫ్.ఐ.ఆర్. ల నమోదు...**

2023 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా 6041 కేసులు నమోదు కాగా 2024 సంవత్సరంలో 7027 కేసులు నమోదు అయినవి.అయితే మొత్తంగా కమీషనరేట్ వ్యాప్తంగా 7027 (ఎఫ్.ఐ.ఆర్.) కేసులు నమోదు కాగా 5180 విచారణ పూర్తి అయినవి.

**పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా పై కొరడా...**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా చేసినందుకు గాను 10 కేసులు నమోదై 22 మంది అరెస్ట్ కాబడి 06 వాహనాలను స్వాధీనం చేయబడి,553 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోగా,2024 సంవత్సరంలో పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా చేసినందుకు గాను 99 కేసులు నమోదై 189 మంది అరెస్ట్ కాబడి,96 వాహనాలు స్వాధీనం చేయబడి,4289 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోబడినవి.

**సైబర్ నేరాల ఫిర్యాదులు...**

కమీషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాలు 258 కేసులు నమోదుకాగా, 2024 లో 270 కేసులు నమోదయ్యాయి.అయితే 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 114కేసుల్లో బాధితులు కోల్పోయిన 1.74 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలగగా, 2024 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 233కేసుల్లో బాధితులు కోల్పోయిన 9.87 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలిగాము. 2024 సంవత్సరానికి గాను 2.57 కోట్ల రూపాయలు బాధితులకు అప్పగించుటకు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందగా 2023 సంవత్సరానికి గాను 66 లక్షల రూపాయలకు పొందారు.

**భరోసా కేంద్రం ప్రారంభం...**

కరీంనగర్ కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమిషనరేట్ కొరకు నూతనంగా, 1000 చదరపు గజాల స్థలంలో, 6800 చదరపు అడుగుల విస్తీర్ణంలో భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ ప్రారంభించారు,

**యాంటి డ్రగ్ పై అవగాహనా కార్యక్రమాలు ...**

యాంటి డ్రగ్ పై ఈ సంవత్సరం వివిధ పాఠశాలలు, కళాశాలల్లో 56 యాంటి డ్రగ్ సమావేశాలు నిర్వహించడంతో పాటు, 158 యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారు,

**రౌడీ షీటర్ల పై నిఘా....**

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకుంటున్నాము. ఈ సంవత్సరం పలు నేరాల్లో నిందితులైన 23 మందిపై రౌడీ షీట్లు తెరిచారు.

# చొప్పదండి పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ సిపి



### తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర

**చొప్పదండి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సోమవారం పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు తదితర విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరేబి, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఎస్ ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల,డిసెంబర్ 30,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పోనగంటి రమణ చారి,ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శిగా నాగభూషణం, కార్యదర్శిగా కిషోర్,కోశాధికారిగా జగన్,సలహదారులుగా నందు,లక్ష్మీనారాయణ,బ్రహ్మం ఎన్నికయ్యారు.సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివార్లను దర్శించుకొన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్



**ధర్మపురి (డిసెంబర్ 30)ప్రజా జ్యోతి:**

సోమవారం రోజు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు,అనుబంధ దేవాలయం లలో గల స్వామివార్లను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ వారి కుమారునితో కలిసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి దేవస్థానం పక్షాన స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,సూపరింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహ మూర్తి,సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల పోలీస్ స్టేషన్ కు బారికెట్స్ అందజేత





**జగిత్యాల, క్రైం డిసెంబర్30, ప్రజా జ్యోతి**

జగిత్యాల పోలీస్ స్టేషన్ కు 10 బారికెట్స్ లను క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారు రూరల్ పోలీస్ స్టేషన్ SI సదకర్ కు అందజేశారు.జగిత్యాల క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రమాద హెచ్చరికల నిమిత్తం హనుమకొండ డివిజన్, ఏపీ టీఎస్ జోన్ వారి సౌజన్యంతో అందజేయడం జరిగిందని డెవిజినల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా SI మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు అందించిన బ్యారికేడ్లు ఎంతో ఉపయోగపడతాయని, వాటి నాణ్యత కూడా బాగుంది అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో , క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు ఏరియా మేనేజర్ చంద్రశేఖర్,బ్రాంచ్ మేనేజర్ అంకూష్ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 30, ప్రజాజ్యోతి**



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించి,,నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఆదివారం కొత్తపల్లి మండలంమల్కాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలోతెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్,తెలంగాణా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ చైర్మన్, తెలంగాణా ఎంప్లాయిస్ జేఏసివి.లచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రజల,రైతుల భూ సమస్యలు తీర్చడానికి ధరణి స్థానంలో ప్రభుత్వం "భూ భారతి చట్టం-2024" తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో నిర్వీర్యం అయిన గ్రామా రెవిన్యూ వ్యవస్థను పునః ప్రతిష్టాపన చేయడానికి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కొరకు, తెలంగాణా రెవెన్యు సర్వీసెస్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పూర్వ గ్రామా రెవిన్యూ అధికారులను, గ్రామ రెవిన్యూ సహాయకులను తిరిగి రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ధరణి ఆపరేటర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల టిజిఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని అభినందించారు..ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు,ప్రధాన కార్యదర్శి పాక రమేష్,సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ గారు, మహిళా అధ్యక్షురాలు రాధ,టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భిక్షం, తహశీల్దార్లు బండి రాజేశ్వరి,చిల్ల శ్రీనివాస్,ఇతర తహశీల్దార్లు, ఉమ్మడి జిల్లా రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సాయం

**ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన 2. 50 లక్షలు విరాళాలు అందజేసిన దాతలు**

**-సమాజ సేవకుడు రేణికుంట రమేష్**





**ధర్మపురి (డిసెంబర్ 30)ప్రజా జ్యోతి:**

పేద విద్యార్థులకు సాయం అందించాలని సమాజ సేవకుడు రేణికుంట రమేష్ డిసెంబర్ 3వ తేదిన పెట్టిన ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన దాతలు 2.50లక్షలు విరాళాలు అందించారు.వివిధ మండలాల పాఠశాలకు చెందిన పేద విద్యార్థుల్లో 50 మందికి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేయించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, ఎంఈఓ ఉదయ్ కుమార్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శుభాకార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,రావులపల్లి వెంకటరమణ,శ్రీకృష్ణ ఫౌండేషన్ నిర్వాహకుడు ఓగుల అజయ్, సత్యసాయి అభ్యాసం సభ్యులు ఎర్ర సత్తన్న పాల్గొన్నారు.

## నూకపెల్లి సరస్వతీ మాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

**జగిత్యాల రూరల్ ,డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:**

జగిత్యాల మండలంలోని నూకపెల్లి అర్బన్ కాలనిలోని సరస్వతీ మాత ఆలయంలో మూల నక్షత్రము ను పురస్కరించుకుని అమ్మవారి మూల విరాట్ కి ప్రత్యేకమైన పూజలు చేసి అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు దర్శనం ఇచ్చారు మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో హోమం నిర్వహలు చేశారు అలాగే జగిత్యాల ,మాల్యాల లలకు చెందిన అయ్యప్ప భక్తులచే భజన కార్యక్రమములను నిర్వహించారు.పూజలు అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు అలాగే విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాదంను ఏర్పటు చేశారు ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు ,భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.



# జాతీయ రహదారి విస్తరణ గురించి నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 30,ప్రజా జ్యోతి:**

నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ వారి కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్జాతీయ రహదారి N.H63 తెలంగాణ రాష్ట్రంలోని నిజాంబాద్ నుండి ధర్మపురి రోడ్డు జగదల్ పూర్ వరకు ఇది జగిత్యాల్ పట్టణం యావర్ రోడ్డు నుండి వెళ్తుందని,జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిందనీ ట్రాఫిక్ రద్దీ వేగంగా పెరిగిందని, ప్రధానంగా జగిత్యాల పట్టణానికి ఆనుకుని ఉన్న చల్ గల్ గ్రామం నుండి అనంతారం వరకు రహదారి ట్రాఫిక్ తో ఉంటుందనీ మరియు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ మరిన్ని ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి రొడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందనీ ఇటీవల చల్ గల్ నుండి జగిత్యాల పట్టణం వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులను పూర్తి చేయటం జరిగిందనీ రోడ్డు ప్రమాదాలు తగ్గాయని,జాతీయ రహదారి (NH) 63లో జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేసి, పట్టణ ట్రాఫిక్ భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి పరిశీలించి, మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. , ఇటీవల నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న రహదారిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన ఎంపి జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసిజగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని కోరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎంపి అరవింద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



*జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:*

ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోల్ట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేశారు. పోలీస్ స్టేషన్ ల పరిధి లోని కేసుల నమోదు, శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు., అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ గారు ప్రారంభించారు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మథరావు, గీత, మల్లేశం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల న్యాయవాది మ్యాన మహేష్ కుమార్ కి డాక్టరేట్



*జగిత్యాల టౌన్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి*

జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది, సామాజిక సేవకుడు మ్యాన మహేష్ కుమార్ కు డాక్టరేట్ అందుకున్నారు, సికింద్రాబాద్, లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ, స్ఫూర్తి సకల కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మ్యాన మహేష్ కుమార్ "ప్రేరణ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకుడు ఆకుల రమేష్ తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా, రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులుగా ఏబీవీపీ, బిజెవైయమ్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నిర్మల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జి గా పని చేసి సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకుగాను గౌరవ డాక్టరేట్ ను మ్యాన మహేష్ కుమార్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మ్యాన్ మహేష్ కుమార్ ను న్యాయవాదులు, పట్టణ ప్రముకులు, పలువురు మిత్రులు అభినందించారు.

## బెంగుళూరు స్పేస్ సైన్స్ ఒలింపియాడ్ లో జగిత్యాల AHPS విద్యార్థుల ప్రతిభ.




*జగిత్యాల టౌన్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ కు చెందిన 8 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ స్పేస్ సైన్స్ ఒలింపియాడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టుట్ ఆఫ్ సైన్స్ ( IISc ) లో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఒలింపియాడ్ లో ISRO, IIST మరియు IISc లకు చెందిన పలువురు సైంటిస్ట్ లు విద్యార్థుల కోసం పలు workshop లు నిర్వహించారు. పద్మభూషణ్ శ్రీ Dr B N సురేష్ (సైంటిస్ట్ ,ఇస్రో ) విద్యార్థులను ఉద్దేశించి స్పేస్ టెక్నాలజీ లో ఉండే అవకాశాలు, ఆవిష్కరణల గురించి వివరించారు. అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నుండి జడల ప్రణవ్, గోగికర్ రిశ్విక్ సాయి, పంబి అన్విశ్రీ , Md అబ్దుల్ రెహమాన్, ఎల్లాల విహాన్ రెడ్డి, అచ్యుత రాఘవన్, తొడేటి హవిష్మ, అలిమిల్ల ప్రజున్ లు పాల్గొనడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన ఈ పోటీలలో తెలంగాణ నుండి ఎంపికైన కొద్దిమందిలో మన జగిత్యాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండంట్ లు వెల్మ నవీన్ రెడ్డి, వెల్మ జీవన్ రెడ్డి, గడ్డం రాణి రెడ్డి, వెల్మ సమతా లు తెలిపారు. విద్యార్థులను స్పేస్ సైన్స్ వైపు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

*మెట్ పల్లి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి :*




పట్టణ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెట్ పల్లి , ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన సుమారు 30 మంది రౌడీషీటర్లతో సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, మల్లాపూర్ ఎస్సై రాజులు కలిసి రౌడీషీటర్లతో డిసెంబర్ 31 వ తేదీన ఎవరైనా త్రాగి రోడ్లపై తిరిగిన మరియు రోడ్లపై కేకులు కట్ చేయడం బాణసంచా లు పేల్చడం చేసినట్లయితే వారిని కఠినంగా శిక్షిస్తామని మరియు వారిపై ఇప్పటికే రౌడీషీటర్లుగా పేర్లు నమోదు చేయడం వలన వారు ఇక నుండి ఏదైనా గొడవలో పాల్గొన్నట్లయితే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మంచి ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే వారిని మేము గమనించి వారిపై ఉన్న రౌడీ షీటర్ లను తొలగించడానికి మా పై అధికారులకు సిఫారస్ చేస్తామని తెలియపరచడమైనది, కనుక ఇకనైనా వారిలో మార్పు వస్తుందని 2025 సంవత్సరము నుండి మంచి ప్రవర్తనతో కలిగి ఉంటారని అలా ఉన్నట్లయితే వారిపై ఉన్న రౌడీ షీట్స్ తీసివేయడం కొరకు ప్రయత్నిస్తామని తెలియజేసినారు. ముఖ్యంగా గంజాయి గనుక ఎవరైనా విక్రయించిన, త్రాగిన ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకొనబడతాయని మెట్ పల్లి సర్కిల్ పోలీసులు హెచ్చరించినారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ



*జగిత్యాల టౌన్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రం లోని జగిత్యాలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సదుల మాధురి తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభని వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ నరేష్ మాట్లాడుతూ ఐ న టి ఎస్ ఓ లో మూడు నుండి పదవ తరగతి విద్యార్థులు గణితంలో 38 మంది సైన్స్లో 52 మంది జీకేలో 17 మంది , ఆంగ్లంలో 43 మంది రీజనింగ్ లో 15 మంది మొత్తంగా 165 మంది ఫిబ్రవరి 2 న జరగబోయే రెండొవ లెవెల్ కి ఎంపికయ్యారని తెలిపారు .ఈ కార్యాక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజిఎం రాజు , డిఎసి సదాశివ రెడ్డి ,అకాడమిక్ డీన్ నరేష్, ఇంచార్జ్ ఎం.అంజలి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత కక్షలు నేపథ్యంలో హత్య.. నిందితునికి జీవిత ఖైదు

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:*

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లాల @ పల్లె పోశెట్టీ కి మధ్యలో పాత కక్షలు ఉండేవి . విటిని మనసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను గమనించిన తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితుడు అయన బెల్లాల @ పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి నీలమ జిల్లా జడ్జి గారు నిదితుని కు జీవిత ఖైదు పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్ గారు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను ,ఎస్.ఐ వెంకట్ రావు మరియు కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## అపదలో అపద్భందవులు కోరుట్ల సోషల్ సర్వీస్ సభ్యులు

*కోరుట్ల డిసెంబర్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి*



అత్యవసర సమయాల్లో అన్నివేళలా ముందుంటున్న యువ కెరటాలు. కోరుట్ల కు చెందిన గర్భిణీకి అత్యవసర సమయంలో బీ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా వారి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ మరియు కోరుట్ల ప్రాణ దాతల సమూహం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆమెర్ ఖాన్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి గ్రూప్ సభ్యుడైనా రయ్యాన్ ల్యాబ్ టెక్నిషియన్ ను రక్తం ఇవ్వమని కొరగా వెంటనే రక్త నీదికి వెళ్లి రక్తదానం చెయ్యడం జరిగింది. రక్తదానం చేసిన యువకున్ని గ్రూప్ సభ్యులు జగిత్యాల జిల్లా ప్రాణ దాతల సమూహం సభ్యులు మరియు షా ఖాన్, షాను, రియాజుద్దీన్, సుజాయిత్ అలీ, ఖాన్స్ బ్రదర్స్, తదితరుల అభినందించారు.